RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 2454 మంగళవారం జూలై 1 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# భయం మాటున




# ఆ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్...

- ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ అక్కడ మార్పు రాలేదు

-ఏసీబీ వర్గాల ట్రాప్లో చిక్కుకొని కటకటాల పాలైన రూరల్ సబ్ రిజిస్ట్రార్

-అక్కడ మొదటి నుండి చక్రం తిప్పుతున్న వారే నేడు ఇంచార్జి రిజిస్ట్రార్

-సులువుగా వసూళ్లు పర్వం ఏసీబీ దాడులు జరిగిన మార్పులేని కార్యాలయం

- డాక్యుమెంట్ రైటర్స్ చేతిలో బందీగా మారిన రిజిస్ట్రేషన్ ఆఫీస్




స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం ప్రకారం:ఖమ్మం జిల్లా,ఖమ్మం రూరల్ మండలం :ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ వర్గాలు దాడులు నిర్వహించి నేరుగా కార్యాలయ సబ్ రిజిస్ట్రార్ మధ్యవర్తి ద్వారా లంచం తీసుకొంట్టుడుగా పట్టుకున్నారు.సుమారు పది గంటలు పాటు విచారణ జరిపి వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు.అసంఘటన మరవక ముందే రూరల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం విధులు నిర్వస్తున్న సీనియర్ అస్టెంట్ ఇంచార్జి రిజిస్ట్రార్ బాధ్యతలు జిల్లా రిజిస్ట్రార్ అందజేశారు.అదే అదునుగా




భావించిన సీనియర్ అస్టెంట్ వారి స్వయం ప్రతిపాదన మొదలు పెట్టారు.కార్యాలయం ఆవరణలో ఉన్న డాక్యుమెంట్ రైటర్స్ తో దర్జాగా అవినీతికి పాలుపడుతున్నారు.ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆన్లైన్లో ఈచలానా కట్టిన తర్వాత కూడ బాధితులు నుండి గజానికి ఇంత రేటు కుదుర్చుకొని మధ్యవర్తుల నుండి వసూళ్లు చేస్తున్నా వారిపై చర్యలు ఎక్కడ అంటూ పలువురు బాధితులు వాపోతున్నారు..అతి త్వరలో మీ ముందుకు మరో ఎపిసోడ్ లో (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో)

